dctelugu.com

# డిస్ట్రిక్ కాలమ్

జిల్లాల వార్తావాహిని

e-PAPER

కరీంనగర్ | 04 ఆదివారం, అక్టోబర్ 2026









KARIMNAGAR TOWN GOLD, SILVER & JEWELLERY MERCHANTS WELFARE ASSOCIATION

Karimnagar - 505 001, Telangana.

కరీంనగర్ టౌన్ గోల్డ్, సిల్వర్ & జువెల్లరీ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్

(రి.నెం. 2/2010)

Please Scan Every Month to Pay Membership Fee

తేది : 3 OCT 2026

సమయం : మధ్యాహ్నం 12-00

| వస్తువు | తులం ధర | 10 గ్రాల ధర |
|---|---|---|
| బంగారం ధర 999 | 175130 | 150150 |
| వెండి ధర 999 | 2642 | 2265 |
| ఆర్నమెంట్ ధర (+) చార్జీలు అదనం | | 139640 |

ధరలు ఎప్పటికప్పుడు మారును, కావున గమనించగలరు.

# వేములవాడలో హోరాహోరీగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు..



## రసవత్తరంగా రెండో రోజు మ్యాచ్‌లు!

**వేములవాడ డీసీ :**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగుతోంది. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ క్రీడా సంబరంలో శనివారం నాటి రెండో రోజు పోటీలు అభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ టోర్నీలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన 68 జట్లకు చెందిన దాదాపు 1,300 మంది బాలురు, బాలికల క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆటగాళ్ల మెరుపు కూతలు, పాయింట్ల కోసం వేసిన పక్కా వ్యూహాలతో మైదానం మారుమోగింది. ప్రేక్షకు నినాదాలు, కేరింతల నడుమ మ్యాచ్‌లు చివరి వరకు ఉత్కంఠగా సాగాయి.

**రెండో రోజు ప్రధాన ఫలితాలు:**

**బాలికల విభాగం:**

కొత్తగూడెం VS జగిత్యాల: కొత్తగూడెం జట్టు 59--08 పాయింట్ల తేడాతో జగిత్యాలపై ఘనవిజయం సాధించింది.

సూర్యాపేట VS సిరిసిల్ల: సూర్యాపేట టీమ్ 63--30 తో సిరిసిల్లపై విజయం సాధించింది.

నిజామాబాద్ VS పెద్దపల్లి: నిజామాబాద్ జట్టు 56--05 తేడాతో పెద్దపల్లిని ఓడించింది.

**బాలుర విభాగం:**

హైదరాబాద్-1 VS మహబూబాబాద్: హైదరాబాద్-1 జట్టు 70--24 పాయింట్లతో మహబూబాబాద్‌పై విజయం సాధించింది.

నల్గొండ VS మెదక్: నల్గొండ టీమ్ 53--11 తో మెదక్‌పై గెలుపొందింది.

వనపర్తి VS ఆసిఫాబాద్: వనపర్తి జట్టు 56--20 పాయింట్ల తేడాతో ఆసిఫాబాద్‌పై విజయాన్నిందుకుంది.

ఈ మ్యాచ్‌లను వీక్షించేందుకు వేములవాడ పరిసర ప్రాంతాల నుంచి క్రీడాభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. టోర్నమెంట్ సజావుగా సాగేలా నిర్వాహకులు సర్వసన్నద్ధమైన ఏర్పాట్లు చేశారు.

# మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి: ఎమ్మెల్యే గంగుల కమలాకర్



## కరీంనగర్‌లో 'ఏకాం' ప్రదర్శన ప్రారంభం

**కరీంనగర్ డీసీ**

మహిళా పారిశ్రామికవేత్తలు స్వయంశక్తితో ఆర్థికంగా ఎదుగుతూ, పదిమందికి ఉపాధి కల్పించేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. స్థానిక ఉత్పత్తులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో కరీంనగర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే మైదానంలో 'ఏకాం' సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిట్టిమల్ల శ్రీనివాస్‌లతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ స్టాళ్లను సందర్శించి ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌లో అధిక ధరలకు లభించే హ్యాండ్‌మేడ్ క్రాఫ్ట్స్, చీరలు, గాజులు, మెహందీ వంటి ఉత్పత్తులను నేరుగా తయారీదారుల నుంచే తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేస్తున్న మహిళలకు 'ఏకాం' మంచి వేదికగా నిలుస్తోందన్నారు. రాబోయే పండుగల సీజన్ దృష్ట్యా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సోషల్ మీడియా ద్వారా ఈ ఉత్పత్తులను మరింత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. శని, ఆదివారాల్లో నిర్వహించే ఈ ప్రదర్శనకు లభించే స్పందనను బట్టి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు. ప్రదర్శనలో మున్మున్ సేన్, రోజా, విశాల్ బృందంతో పాటు పలువురు మహిళా పారిశ్రామికవేత్తలు రూపొందించిన ఉత్పత్తులను కొలువుదీర్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, కార్పొరేటర్ గడ్డి ప్రదీప్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, బీఆర్ఎస్ నాయకులు గంగాధర చందు, నారదాసు వసంత రావు, మిడిదొడ్డి నవీన్, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, ఎండీ అఫ్రోజ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

dctelugu.com
డిస్ట్రిక్ కాలమ్
జిల్లాల వార్తావాహిని
e-PAPER




కరీంనగర్ | 04 ఆదివారం, అక్టోబర్ 2026

# కరీంనగర్‌లో ఈనెల 6న ‘జాబ్ మేళా

**హైదరాబాద్ లూలూ మాల్‌లో 200 ఉద్యోగాలు**

**కరీంనగర్ డీసీ :**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల 6వ తేదీ (అక్టోబర్ 06, మంగళవారం)న ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి వై. తిరుపతి రావు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రముఖ ‘లూలూ ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్’(LuLu International Shopping Mall) లో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఈ ఇంటర్వ్యూలు జరుగుతాయని పేర్కొన్నారు. 06-10-2026 (మంగళవారం) సమయం: ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం (పై అంతస్తు, ఐటీఐ ఆవరణ, కాశ్మీర్‌గడ్డ, కరీంనగర్)లో ఉంటుందని తెలిపారు. ఎంపికైన వారు హైదరాబాద్‌లో పని చేయాల్సి ఉంటుందని వివరించారు. NATS -- అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రామ్ 100 పోస్టులు ఉన్నాయని వీటికి అర్హత: ఏదైనా డిప్లొమా, డిగ్రీ లేదా పీజీ పూర్తి చేసిన పురుషులు/మహిళలు అర్హులని పేర్కొన్నారు. 18 నుంచి 30 సంవత్సరాలలోపు వారు అర్హులని, నెలకువేతనం రూ. 20 వేలు ఉంటుందని, నాన్-లోకల్ అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యం ఉంటుందని తెలిపారు. లోకల్ అభ్యర్థులకు ఉచిత డ్యూటీ మీల్స్ అందించనున్నట్లు పేర్కొన్నారు. క్యాషియర్, సేల్స్ అసోసియేట్, హెల్పర్ 100 పోస్టులు క్యాషియర్ పోస్టులకు ఇంటర్ (12వ తరగతి) అర్హత అని జీతం: రూ. 17 వేలు ఉంటుదని వివరించారు.

అసోసియేట్ పోస్టులకు : 10వ తరగతి అర్హత జీతం: రూ. 17 వేలు ఉంటుందని తెలిపారు. హెల్పర్ పోస్టులకు విద్యార్హత నిబంధన లేదని పేర్కొన్నారు. ఈ పోస్టుకు జీతం రూ. 16 వేలు ఉంటుందని తెలిపారు. ఈ పోస్టులకు వయస్సు 18 నుండి 30 సంవత్సరాల్లోపు (మహిళలు ఒ పురుషులు) అర్హులని పేర్కొన్నారు. నాన్-లోకల్ అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి కలదని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్య ర్థులు తమ రెజ్యూమ్ (Resume) తో పాటు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లు, కులం, స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, ఒక సెట్ జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు: 9908230384, 9963357250 సంప్రదించొచ్చని పేర్కొన్నారు.


GOVERNMENT OF TELANGANA
DEPRTMENT OF EMPLOYMENT & TRAINING

PRESS NOTE KRIMNAGAR, 03.10.2026

| COMPANY NAME | NAME OF THE VACANCY | No.of Vacancies | QUALIFICATION | GENDER | AGE | WORKING LOCATION | SALARY |
|---|---|---|---|---|---|---|---|
| LuLu International Shopping Mall, Hyderabad | NATS – Apprenticeship program (National Apprenticeship Training Scheme) | 100 | Any Graduates And Post Graduates and Diploma | Both MALE and FEMALE | 18-30 YEARS | Hyderabad | 20,000/- per month • Accommodation & food free for non-local candidates • Local candidates will be provided with free duty meals. |
| | Cashier and Helper And Sales associate | 100 | Cashier 12th class Helper Not applicable Sales associate 10th class | Both MALE and FEMALE | 18-30 YEARS | Hyderabad | • As per company rules → Cashier – 17000/- → sales associate - 17000/- → helpers -16000/- • Accommodation & food free for non-local candidates Local candidates will be provided with free duty meals. |

District Employment Officer
District Employment Exchange
KARIMNAGAR-505 001 (T.G)






dctelugu.com
డిస్ట్రిక్ కాలమ్
జిల్లాల వార్తావాహిని
e-PAPER

కరీంనగర్ | 04 ఆదివారం, అక్టోబర్ 2026




# రాష్ట్రానికే ఆదర్శంగా 'గ్రీన్ కరీంనగర్'

- పచ్చదనం.. పరిశుభ్రత.. పర్యావరణ పరిరక్షణలో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యం
- ఆత్మవిశ్వాసంతో అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- అర్హులైన వారికి రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు
- కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ డీసీ :** పచ్చదనం పెంపు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ట్రాన్స్‌జెండర్ల ఆధ్వర్యంలో 'గ్రీన్ కరీంనగర్' కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ట్రాన్స్‌జెండర్లు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుని తమకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

శనివారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ట్రాన్స్‌జెండర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'గ్రీన్ కరీంనగర్' కార్యక్రమం పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర ట్రాంజెండర్స్ అసోసియేషన్ అడ్వైజర్ ఈవీ శ్రీనివాసరావు నేతృత్వంలో, జిల్లా అధ్యక్షురాలు ఆశ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రెడ్‌క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొందిన ట్రాన్స్‌జెండర్లకు కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తింపు కార్డులను అందజేశారు.

### సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి..

కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లలో చాలామంది విద్యావంతులు, వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగినవారు ఉన్నారని తెలిపారు. తమ ప్రతిభకు తగిన అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు పొందేందుకు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు.

### 'గ్రీన్ కరీంనగర్'కు శాఖల సహకారం

ఆదర్శ్ హెల్పింగ్ హ్యాండ్స్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో 'గ్రీన్ కరీంనగర్' కార్యక్రమాన్ని నిర్వహించాలనే నిర్ణయం మంచి పరిణామమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో పచ్చదనం పెంపు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ట్రాన్స్‌జెండర్లు వాలంటీర్లుగా పనిచేయడం స్ఫూర్తిదాయకమన్నారు.

ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్, అటవీ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో త్వరలో సమావేశం నిర్వహించి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.

అర్హులైన ట్రాన్స్‌జెండర్లకు రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అందుబాటులోకి వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రాంజెండర్స్ అసోసియేషన్ అడ్వైజర్ ఈవీ శ్రీనివాసరావు, ఆదర్శ్ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షురాలు ఆశ, ట్రాన్స్‌జెండర్ల ప్రతినిధులు సింధు, రోహణ, వైష్ణవి, పూజ తదితరులు పాల్గొన్నారు.

---

# రబీలో తక్కువ నీటి వినియోగ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి

### వరి సాగును తగ్గించి ఆయిల్‌పామ్, కూరగాయలు,

### పప్పు మరియు నూనెగింజల పంటలను ప్రోత్సహించాలి



**కమాన్‌పూర్ డీసీ**

కమాన్‌పూర్ మండలంలో నేడు ఆయిల్‌పామ్ తోటలను సందర్శించిన జిల్లా ఉద్యానవన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ రైతులతో మాట్లాడి ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం పరిస్థితులు మరియు రబీ పంటల ఎంపికపై అవగాహన కల్పించారు.

ప్రస్తుతం వరి కోతల సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో, భవిష్యత్ వర్షపాతంపై ఆధారపడి రబీలో అధిక నీటి అవసరమయ్యే వరి సాగు చేపట్టడం రైతులకు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సముద్రంలో ఏర్పడే వాతావరణ మార్పుల ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ, వాటిని మాత్రమే ఆధారంగా చేసుకుని రబీ పంటల ప్రణాళిక చేసుకోవద్దని సూచించారు.

తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండటంతో రబీ కాలంలో సాగునీటి సరఫరాపై పరిమితులు ఏర్పడే అవకాశం ఉందని, ఫలితంగా బోర్లు, బావుల్లో నీటి లభ్యత కూడా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల రైతులు అధిక నీటి అవసరమయ్యే వరికి బదులుగా కూరగాయలు, ఆయిల్‌పామ్, పప్పుధాన్యాలు మరియు నూనెగింజల వంటి తక్కువ నీటి వినియోగ పంటలను ప్రాధాన్యతతో సాగు చేయాలని సూచించారు. ఆయిల్‌పామ్ మరియు ఇతర ఉద్యాన పంటలను డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల విధానాల ద్వారా సాగు చేయడం ద్వారా నీటిని పొదుపుగా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవన అధికారి సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ జ్యోతి, నవీన్ , ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.